www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

గురువారం 02-07- 2026
సంపుటి: 2 సంచిక: 67
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాస్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

## ముఖ్యమంత్రి చేసిన సవాల్ కి నేను సిద్ధం, కేటీఆర్



**హైదరాబాద్ 01:** అశోక్ నగర్ లో ఉద్యోగాల పైనా అయినా వరంగల్ రైతు డిక్లరేషన్ అయిన సిద్ధంటాపిక్ ప్లేస్, డేట్, టైమ్ రేవంత్ నీ ఇష్టం.మీ గణాంకాలను బయట పెట్టక పోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంట,సవాల్ విరిసి పారిపోయే అలవాటు రేవంత్ రెడ్డి కి ఉందినభలు పెట్టీ రోత మాటలు మాట్లాడుతున్నారుయాప్ వద్దు యూరియా కావాలని రైతులు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా స్థలాన్ని పరిశీలించిన మంత్రి



కొలిమిగుండ్ల జులై 01: నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ తో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బుధవారం నాడు స్థలాన్ని పరిశీలించారు. ఎన్నికల తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బనగానపల్లె నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## రాష్ట్రపతికి ధర్మవరం చేనేత చీర కానుక

**ఆంధ్రప్రదేశ్ 01:** ఏ దేశం వెళ్లినా, ఏ సందర్భం అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ప్రత్యేకమైన చేనేత గొప్పతనం తెలియజేయడంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుంటారు. తన నియోజకవర్గమైన మంగళగిరి చేనేత శాలువాతో అతిథులను సత్కరించడం, చేనేతను ప్రమోట్ చేయడం మంత్రి లోకేష్ ఒక అలవాటుగా చేసుకున్నారు. అనంతపురం ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ధర్మవరం చేనేత చీర ఇచ్చి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు.



## ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ 01:** రాష్ట్ర బడ్జెట్ కు అనుగుణంగా లక్ష్యాలను సాధించడానికిఆదాయ సమీకరణపై కచ్చితంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లీకేజీలను అరికట్టి ఆదాయ సమీకరణకు సంబంధించి చేజింగ్ సెల్సు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై ముఖ్యమంత్రిరు ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఉ ప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సలహాదారు కె రామకృష్ణారావు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదాయ పెంపు విషయంలో ముఖ్యమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.






## రాష్ట్రంలో ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని సవాల్ కేటీఆర్

**హైదరాబాద్ 01:** తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలు, రైతన్నల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్రంలో ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి స్వయంగా సమయం, స్థలం నిర్ణయించి చెబితే చర్చకు వస్తానని అన్నారు. నిజంగానే రేవంత్ రెడ్డికి దమ్ముంటే

## రేవంత్, భట్టి తలో మాట చెబుతున్నారు

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు



హైదరాబాద్, జూలై 1: శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ



- సచివాలయంలో రాష్ట్ర మంత్రిమండలి సమావేశం
- మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ భేటీ
- అందుబాటులో ఉండాలని సీఎస్ ఆదేశాలు
- మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుపై ప్రధాన చర్చ
- మెట్రో విస్తరణపై కార్యాచరణ రూపకల్పన

**హైదరాబాద్,జూలై01:** తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమా వేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగ నుంది. హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచి వాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధి కారు లందరూ తప్పనిసరిగా హెడ్ క్వార్టర్స్లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎ లా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

## అయోధ్య రాముడి గుడిలో దొంగతనానికి యూపీ, కేంద్ర ప్రభుత్వలే బాధ్యత వహించాలి

### జగ్గారెడ్డి... పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి డిమాండ్



**హైద్రాబాద్ జులై 01:** అయోధ్య రాముడి గుడిలో దొంగతనానికి యూపీ, కేంద్ర ప్రభుత్వలే బాధ్యత వహించాలని జగ్గారెడ్డి... పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సాక్ష్యత్తు అయోధ్య రాముడి గుడిలో దొంగతనం జరిగింది.అయోధ్య లో గుడికి వెళ్ళే భక్తులు భక్తి, ప్రేమ తో హుండీలో కానుకలు వేసి వెళ్తారు.ఏ రోజైతే అయోధ్య రామాలయంలో దొంగతం జరిగిందో అప్పటి నుండి మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.కానీ రాహుల్ గాంధీ తక్షణమే స్పందించారన్నారు.పార్లిమెంట్ మెంబెర్స్ తో కమిటి వేసి అయోధ్య వెళ్ళి విజిట్ చేసి వచ్చారు.దేవుడి గుడిలో దొంగతనం జరగడం తో ప్రజల నమ్మకం పోయింది దీనికి యూపీ, కేంద్ర ప్రభుత్వలే బాధ్యత వహించాలన్నారు.40 ఏళ్ల నుండి బీజేపీ రాముడి పేరుతో రాజకీయం చేసి ప్రభుత్వం లోకి వచ్చారు.కేంద్రం లో బీజేపీ అధికారం లో ఉంది అంటే కేవలం అయోధ్య లో రాముడి గుడి పేరుతో నే..కేవలం గుడి కట్టడమే మీ బాధ్యత కాదు.దాని సక్రమంగా చూసుకోవడం కూడా మీ బాధ్యతే..దేవుడి పేరుతో అధికారంలోకి వచ్చారు కానీ మోడీ, అమిత్ షా ఎందుకు మాట్లాడలేదు.మేము రాజకీయం చేయడం లేదు... ప్రశ్నిస్తున్నాముఅయోధ్య లో గుడి కట్టి మీరు పబ్లిసిటీ తీసుకున్నారు.కానీ దొంగతనం జరిగితే మాత్రం బాధ్యత వహించడం లేదు.మీకు శ్రీరాముడు కేవలం ఓటు బ్యాంక్ మాత్రమేనా..!ప్రశ్నించారు.రాజకీయాలకు వాడుకొని ఇలా వదిలేస్తారా..!దొంగతనం జరిగితే ఇప్పటివరకు పట్టించుకోరా...?ట్రస్ట్ సభ్యులతో రాజీనామా చేయించారు.. ఇంతే నా చేసేది.ప్రతి భక్తుడికి మీరు సమాధానం చెప్పాలని జగ్గా రెడ్డిడిమాండ్ చేశారుదేవుడి పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయకండిదేవుడి పూజ చేసి మోడీ పబ్లిసిటీ తీసుకుంటారు.కాని రాహుల్ గాంధీ పూజ చేస్తారు పబ్లిసిటీ తీసుకోరు.రాహుల్ గాంధీ దేవుడు చెప్పిన విషయాలను ఆచరణలో పెడుతారు.స్వాతంత్రానికి ముందు మోడీ, అమిత్ షా చిన్న పిలల్లు, అప్పుడే పుట్టినరోజు ఉంటారు.రాముడి పాలసీ నే జవహర్ లాల్ నెహ్రు అమలు చేశారు అలాగే పరిపాలించారు.రాముడు ఎలా పరిపాలించారు రాహుల్ కుటుంబం అలాగే పరిపాలించింది, పరిపాలిస్తుంది కానీ పెద్ద పెద్ద మాటలు చెప్పే మోడీ, అమిత్ షా మాత్రం అలా చేయడం లేదు.కనీసం దొంగతనం జరిగితే ఇప్పటివరకు మోడీ, అమితాషా బాధ్యతగా మాట్లాడలేదు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ చిన్న చిన్న వి జరుగుతుంటాయని అంటున్నారు.అయోధ్య లో దొంగతనం జరిగితే చిన్న విషయమా..!రాంచందర్ రావు జాతీయ పార్టీ కి రాష్ట్ర అధ్యక్షుడు ఇది చిన్న విషయంగా కనిపిస్తుందా..!ప్రజలు ఇది గమనించాలి..ఆదే కేంద్రం లో బీజేపీ అధికారంలో లేకపోతే, యూపీ లో అధికారం లో లేకపోతేఇలా దొంత తనం జరిగి ఉంటే ఊరుకునే వరా..!మీరు అధికారం లో ఉంటే చిన్నది....!కాంగ్రెస్ అధికారం లో ఉంటే పెద్దదిగా చూపించి దేశం అంత ఉద్యమం చేసే వారు కదా..!కానీ రాహుల్ గాంధీ అలా చేయడం లేదు...దొంగతనం జరిగింది బాధ్యత తీసుకోండి అంటున్నారు.ఇదే బిజేపీ -కాంగ్రెస్ కి మధ్య ఉన్న తేడా.మతం పేరుతో బీజేపీ బ్రతుకుతుంది..కానీ కాంగ్రెస్ అన్ని కుల మతాలని కలుపుకుంటూ వెళ్తుంది.ఇప్పటికైనా మోడీ, అమిత్ షా సారీ చెపాలని జగ్గా రెడ్డ్య డిమాండ్ చేశారు.



## రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే,కవిత

**సికింద్రాబాద్01:** రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజలంతా తమను ఆశీర్వదిస్తారని టీ ఆర్ ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన జండా పండుగ సందర్భంగా నేడు సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని చిలకలుగూడ చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవిత హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు ఆములు కాకపోవడంతో పేదలు చాలా బాధపడుతూ ఉన్నారని తెలిపారు. పేదల పట్ల ఈ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో తమ పార్టీ రాష్ట్రంలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుందని పేర్కొన్నారు. తమ పార్టీ నుంచి అభ్యర్థులను నిలబెట్టి రాబోయే ప్రభుత్వాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి తరపున పోరాటాలు చేయడంలో తమ పార్టీ ముందు ఉంటుందని అన్నారు.

## ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్తో పాటు ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనని అధికారులకు స్పష్టం చేశారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా శాఖలవారిగా బడ్జెట్ను తయారు చేసుకోవాలని చెప్పారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రధానంగా భూసేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించే బడ్జెట్ ఊహాజనితం కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని, వాస్తవికత ఆధారంగానే బడ్జెట్ రూపకల్పన జరగాలని స్పష్టం చేశారు. ఆయా శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

## పాఠశాల వనమహోత్సవం



**జయశంకర్ భూపాలపల్లి. 01:** జులై మొదటి వారం జులై 1 నుండి 7వ తేది వరకు నిర్వహించవలసిన వనమహోత్సవ కార్యక్రమం బాలుర పాఠశాల మహాదేవపూర్ లో బుధవారం గ్రామ సర్పంచ్ హసీనా బాను మొక్కలు నాటి ప్రారంభించారు. మహాదేవపూర్ ఎంపీడీఓ రవీంద్ర నాథ్,ఎంఈఓ పురుషోత్తం రెడ్డి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అడప రాజయ్య, మహమ్మద్ అక్బర్ ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఎన్ జి సీ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు రాజిరెడ్డి,తిరుపతి రెడ్డ, రాజయ్య, సిరంగి రవేష్ అనిల్,సమ్మయ్య,అనిత కోటేశ్వర్, శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొని ఒక్కొక్క ఉపాధ్యాయుని(టీచర్ కే నామ్ పే ఏక్ పేడ్ ) పేరుతో ఒక మొక్క నాటి,వీటి సంరక్షణ బాధ్యత కూడా విద్యార్థులు తీసుకొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుని బాధ్యతని గ్రామ సర్పంచ్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడక పోతే మానవులు తీవ్ర సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని ఎన్ జీ సీ ఇంచార్జి టీచర్ ప్రభాకర్ రెడ్డి అందరికి వివరించారు. ఈరోజు నుండి మనందరం మొక్కలు నాటదాన్ని ఉద్యమంగా నిర్వహించాలని ఎం ఈ ఓ పురుషోత్తం రెడ్డి అన్నారు.

## సీ ఎస్ సంజయ్ జాజును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి. 01:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజును జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,వెంట్ష్‌దోత్రేలు,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నూతన సిఎస్ సంజయ్ జాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, పరిపాలనాంశాలపై ఇరువురు చర్చించారు.

## ప్రజలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

**జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల01:** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861ప్రకారం నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## కాలువ గట్టున నాటుసారా డ్రమ్ములు

సీతానగరం, మండలం

:మండలంలోని అచ్చిపాలెం గ్రామ శివారులో కాలువ గట్టున నాటుసారా తయారీకి వినియోగించే డ్రమ్ములు గుట్టుగా నిల్వ ఉంచినట్లు బుదవారం వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలువ గట్టు వెంబడి నాలుగు ప్లాస్టిక్ డ్రమ్ములను గుడ్డలతో కప్పి ఉంచారు. ఉదయం 11:43 గంటల సమయంలో వీటిని గుర్తించిన స్థానికులు ఫొటోలు తీశారు. యథేచ్ఛగా నాటుసారా తయారీ, విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. కాలువ గట్టున బయటపడిన స్థావరంపై ఎస్ఈబీ, ఎక్సైజ్ అధికారులు తక్షణమే దాడులు నిర్వహించి డ్రమ్ములు, సారా తయారీ పరికరాలు ధ్వంసం చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## రాష్ట్రంలో ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని సవాల్ కేటీఆర్

మొదటిపేజీ తరువాయి...

తన సవాల్‌ను స్వీకరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించడంలో తాను విఫలమైతే అక్కడికక్కడే రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని కేటీఆర్ ప్రకటించారు. సిఎం, అయన కుటుంబం, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపీడి వల్లనే తెలంగాణ దివాళ తీస్తున్నదన్నారు. కెటిఅర్ ప్రెస్ మీట్ లోని ముఖ్యమైన పాయింట్స్ రేవంత్ రెడ్డి భావ దారిద్ర్యంతో మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం పైన విషం చిమ్ముతున్నాడు. ఎంత దివాలాకోరు మనిషి అయినా, నేను దివాలా తీశాను అని చెప్పి, మెడలో బోర్డు వేసుకొని తిరగడు. కానీ రేవంత్ రెడ్డి ప్రతిసారి తెలంగాణ గురించి మాట్లాడుతూనే ఉన్నారు. ఒకసారి దివాలా అంటాడు, మరోసారి ఎయిడ్స్ రోగి అంటాడు, మరోసారి క్యాన్సర్ పేషెంట్ అంటాడు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రం గురించి ఇంత నీచంగా మాట్లాడే ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదు అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, మరి 72 సార్లు ఎందుకు ఢిల్లీకి వెళ్ళాడో చెప్పాలి. 30 నెలల్లో 72 సార్లు ఢిల్లీకి వెళ్లి ఎవరిని బతిమాలుకోవడానికి వెళు తున్నారో ప్రజలకు చెప్పాలి. నిజంగానే రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే, రెండున్నర సంవత్సరాల పాటు ఇక ఢిల్లీకి వెళ్లకుండా తెలంగాణలోనే ఉండి పరిపాలన చేసి తన నిబద్ధత చాటుకోవాలి. రేవంత్ రెడ్డి చెప్తున్నట్లు తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం ఏమాత్రం కాదు. ఒకనాడు దశరథి అన్నట్లు నా తెలంగాణ కోటి రత్నాల వీణ అయితే, మా కె.సి.ఆర్ గారి సారధ్యంలో తెలంగాణ కోటి ఎకరాల మాగాణ అయ్యింది. పంటలు, ఆదాయం, సాగునీరు అన్నీ రెట్టింపుకు మించి అభివృద్ధి సాధించింది. అయినా ఇంతటి ధనిక రాష్ట్రాన్ని పట్టుకొని రేవంత్ రెడ్డి ఎందుకు అడ్డగోలుగా మాట్లాడుతున్నారో తెలియదు. తెలంగాణ వ్యక్తిని చూసి కాదు, రేవంత్ రెడ్డిని చూసి అసహ్యించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఒక దొంగ కాబట్టే, రేవంత్ రెడ్డిని చూడగానే ఒక దొంగ వచ్చాడు అని అనుకోవడంలో తప్పు లేదు. కేంద్రం సహకరించకున్నా అద్భుతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయాము. ఇతర రాష్ట్రాల మాదిరి తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు ఇవ్వకున్నా, ఒక్క రూపాయి అదనంగా ఇవ్వకున్నా అద్భుతమైన ప్రగతి పథంలో తీసుకుపోయాము. కేవలం కే.సి.ఆర్ గారికి తెలంగాణ అనేది నా సొంత రాష్ట్రం, సాధించి పోరాడి తెచ్చుకున్న రాష్ట్రం అన్న నిబద్ధతతో పని చేసినాడు, కాబట్టే ఇంత అద్భుతంగా తెలంగాణ అభివృద్ధి చెందింది. ఎంతసేపు అప్పుల పేరుతో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నాడు. కానీ బి.జె.పి ఎం.పి రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలంగాణ అప్పులు కేవలం రెండు లక్షల డెబ్బై వేల కోట్లు మాత్రమే అని స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఆయన అయినప్పటికీ రేవంత్ రెడ్డి మాత్రం ఆరు లక్షలు, ఏడు లక్షలు, ఎనిమిది లక్షలు అంటూ రోజుకొక మాట అప్పుల గురించి మాట్లాడుతున్నారు. కేవలం అప్పులే కాదు, రాష్ట్ర ఆదాయంతో పాటు అప్పులకు కడుతున్న మిత్తి లెక్కల పైన కూడా తప్పుడు మాటలు మాట్లాడుతూ, తెలంగాణను ఏదో దివాలా తీసిన రాష్ట్రంగా చూపించే నీచమైన ప్రయత్నం చేస్తున్నాడు. ఒకవేళ రేవంత్ రెడ్డి అంటున్నట్టు తెలంగాణ దివాలా తీయాల్సి వస్తే, కచ్చితంగా అది ఆయన కుటుంబ సభ్యులు, సోదరులు తన మంత్రివర్గ సహచరులు చేస్తున్న అవినీతి, దోపిడి వల్లనే, లూటీ వల్లనే తెలంగాణ దివాలా తీస్తున్నది అన్నారు. అన్ని తప్పుడు లెక్కలు దొంగ మాటలు చెప్పి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కేవలం ఒక్క రాష్ట్ర రైతాంగానికే లక్ష 13 వేల కోట్ల రూపాయల కోట్లు ఎగగొట్టారు. రైతు బంధు ఇవ్వకుండా, సంపూర్ణ రుణ హామీ, రుణమాఫీ చేయకుండా, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తామని చెప్పిన ఆర్థిక సహాయం చేయకుండా పూర్తిగా లక్షా 13 వేల కోట్ల రూపాయల రైతులకు ఎగగొట్టి, ఈరోజు సిగ్గులేకుండా రాష్ట్రంలోని రైతాంగం గురించి వారేదో సంతోషంలో ఉన్నారు అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని కే.టి.ఆర్ అన్నారు.

## నర్సాపురం నుంచి భక్తులకు వరం

**అరుణాచలం రైలు రెగ్యులర్.. బెంగళూరుకు మరో సర్వీస్**

**రైల్వే ప్రాజెక్టులతో నర్సాపురం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది**

**కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**



**భీమవరం, జూలై 01:** ప్రజలు, భక్తుల చిరకాల కోరిక నెరవేరిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. నర్సాపురం?అరుణాచలం (తిరువణ్ణామలై) వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను పూర్తిస్థాయి రెగ్యులర్ రైలుగా మార్చి బుధవారం భీమవరం టౌన్ రైల్వే స్టేషన్‌లో లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. గత ఏడాది జూలై 9న ప్రత్యేక రైలుగా ప్రారంభమైన ఈ సర్వీస్‌కు 110 శాతం ఆక్యుపెన్సీ నమోదవడంతో రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి రెగ్యులర్ సర్వీస్‌కు అనుమతులు సాధించినట్లు వెల్లడించారు. జూలై 10 నుంచి నర్సాపురం?బెంగళూరు రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సేవలు కూడా ప్రారంభం కానున్నాయని తెలిపారు. అలాగే నర్సాపురం?విశాఖపట్నం రైలు, నర్సాపురం?వారణాసి డైరెక్ట్ రైలు సదుపాయం కల్పించడంతో పాటు తాడేపల్లిగూడెంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అమృత్ స్టేషన్ పథకం కింద భీమవరం టౌన్, తాడేపల్లిగూడెం, నర్సాపురం రైల్వే స్టేషన్లను అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసే పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలోని ఇతర పార్లమెంట్ నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు.

## రేవంత్, భట్టి తలో మాట చెబుతున్నారు

మొదటిపేజీ తరువాయి...



గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ. 1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ. 82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో షరతులు లేని రూ. 2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ప్రత్తిపాడు మండలం బోయపాలెం వద్ద ఘోర ప్రమాదం



నలుగురు సజీవ దహనం ప్రత్తిపాడు ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున అత్యంత విషాదకర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం పంచాయతీ లిమిట్స్, బోయపాలెం వద్ద జరిగిన ఈ ప్రమాదంలో రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొని ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ప్రమాదం జరిగిందిలా..స్థానికులు మరియు వాహనదారుల కథనం ప్రకారం.. చిలకలూరిపేట నుండి గుంటూరు వైపు (ఓఖ 39 చిఈ 1959) నెంబరు గల లారీ వెళ్తోంది. ఈ క్రమంలో బోయపాలెం వద్ద రోడ్డు మధ్యలో డీజిల్ అయిపోయి ప్రమాదకరంగా ఆగి ఉన్న లారీ (ఓఖ 07 ుఅ 8679)ని గమనించిన డ్రైవర్, దానిని తప్పించబోయాడు. సదరు ఆగి ఉన్న లారీ నిర్వాహకులు ఎలాంటి ప్రమాద హెచ్చరిక (ఇండికేషన్) బోర్డులు పెట్టకపోవడంతో, వేగంగా వస్తున్న లారీ ఒక్కసారిగా డివైడర్‌ను బలంగా ఢీకొట్టి అవతలి రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళ్తున్న మరో లారీ (ఓఖ 02 ుఇ 2679)ని ఈ లారీ ఎదురెదురుగా ఢీకొట్టింది. తీవ్రమైన ఘర్షణ కారణంగా రెండు వాహనాల్లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ''కాపాడండి అన్న.. పిల్లలున్నారు'' – డ్రైవర్ ఆర్తనాదాలుప్రమాదం జరిగిన వెంటనే లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన ఒక డ్రైవర్.. "అన్నా కాపాడండి.. మంటలు ఆర్పండి.. నాకు పిల్లలున్నారు అన్నా" అంటూ పెట్టిన ఆర్తనాదాలు అక్కడున్న వారిని కలచివేసాయి. స్థానికులు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు తీవ్రంగా వ్యాపించడంతో ఏమీ చేయలేకపోయారు. ఫైర్ ఇంజన్, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోవడంలో ఆలస్యం కావడంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, క్యాబిన్లలో ఉన్నవారు సజీవ దహనమయ్యారని స్థానిక వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. స్తంభించిన ట్రాఫిక్ – సర్వీస్ రోడ్డుకు మళ్లింపుజాతీయ రహదారిపై రెండు లారీలు తగలబడిపోవడంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను సర్వీస్ రోడ్డు గుండా మళ్లించారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 01:** ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న పిన్న రాజేశ్వర్ దంపతులు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ డి.ఎ.ఓ.గా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న పుప్పాల హనుమంతరావు దంపతులను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ విధులలో నిబద్ధతతో పని చేసి టైపిస్టు నుండి తహసిల్దార్ వరకు 39 సంవత్సరాలు సేవలు అందించారని తెలిపారు. డి.ఎ.ఓ. పుప్పాల హనుమంతరావు 39 సంవత్సరాల పాటు నిరంతరాయంగా సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 01:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించడం జరిగిందని, ఫారాలు పూరించిన తర్వాత బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటిలోని సమాచారాన్ని బిఎల్ఓ యాప్ లో డిజిటలైజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను సరైన సమాచారంతో నింపడంలో రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ప్రజలకు సహకరించి, స్పష్టమైన సమాచారాన్ని పొందుపరిచేలా కృషి చేయాలని తెలిపారు. ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు ప్రజలకు అందుబాటులో ఉండేలా రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలని తెలిపారు. జూలై 24 వ తేదీ వరకు గడువు ఉన్నందున ఓటరు వివరాలను నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను అందించని పక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత ఫారం పూరింపులో ప్రజలకు సహకరించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, డబుల్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొరకు వాలంటీర్లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎన్ సి సి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారితో కలిసి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి ఉత్పాదకత పెంపుకోసమే కపాస్ క్రాంతి మిషన్

### మండల వ్యవసాయ శాఖ అధికారి యుగేందర్



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 01:** పత్తి సాగులో అధిక దిగుబడులు సాధించి రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కపాస్ క్రాంతి మిషన్ను అమలు చేస్తోందని మండల వ్యవసాయ అధికారి యుగంధర్ తెలిపారు. ఈ మేరకు రైతులకు విడుదల చేసిన సమాచారంలో ఆయన పలు సూచనలు చేశారు.హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (ఎఛ్డీపీఎస్) విధానంలో 90x15 సెం.మీ. ఎడం పాటిస్తూ పత్తి సాగు చేస్తే ఎకరానికి సుమారు 29,629 మొక్కలు (హెక్టారుకు సుమారు 73 వేల మొక్కలు) పెంచే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విధానంలో మొక్కల సంఖ్య పెరగడం వల్ల దిగుబడులు కూడా గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సాధారణ సాగుతో పోలిస్తే ఎకరానికి సుమారు 2.5 క్వింటాళ్లు, హెక్టారుకు 15 క్వింటాళ్ల వరకు అదనపు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.అలాగే క్లోజ్ స్పేసింగ్ విధానంలో 90x30 సెం.మీ. ఎడం పాటిస్తే ఎకరానికి 14,814 మొక్కలు పెంచవచ్చని పేర్కొన్నారు. ఈ విధానంలో కూడా సాధారణ సాగుతో పోలిస్తే ఎకరానికి సుమారు 2.5 క్వింటాళ్లు, హెక్టారుకు 10 క్వింటాళ్ల వరకు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందని వెల్లడించారు.పత్తి సాగులో నాణ్యమైన విత్తనాలు, సమతుల్య ఎరువుల వినియోగం, సకాలంలో కలుపు నివారణ, చీడపీడల సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని రైతులకు సూచించారు.కపాస్ క్రాంతి మిషన్, హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (ఎఛ్డీపీఎస్) పద్ధతులపై పూర్తి వివరాల కోసం రైతులు సమీప వ్యవసాయ విస్తరణాధికారులను లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి యుగంధర్ కోరారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

డీఎస్పీ అశోక్



**జననినాదం,సిర్పూర్(యు) 01:** గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు 'సాక్షి నేత్ర' సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని డీఎస్పీ అశోక్ అన్నారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. సీసీ కెమెరాలు సమాజానికి మూడో కన్నుగా పనిచేస్తాయని, ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసేందుకు సర్పంచ్‌లు చొరవ చూపాలని, నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తులోనూ సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్సైలు కొమరయ్య, సురేష్, రవి, మూడు మండలాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే

# కెరమెరిలో నోటు పుస్తకాల పంపిణీలో జిల్లా కలెక్టర్ కె.హరిత



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 01:** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం కెరమెరి మండలం అగర్వాడ గ్రామంలో సర్పంచ్ రోజా సోనాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, అల్పాహారం, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ తప్పకుండా పాఠశాలకు పంపించాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు 100 శాతానికి చేరేలా కృషి చేయాలని సూచించారు.ప్రాథమిక విద్య అనంతరం విద్యార్థులను ఉన్నత విద్య కోసం గురుకుల పాఠశాలల్లో చేర్పించేలా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్పంచ్ రోజా సోనాజీ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామానికి వెళ్లే రహదారి, అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు రేషన్ దుకాణం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు పాఠశాలలోనే బాలిక ఇంగ్లీషులో చిన్న చిన్న పదాలకు సమాధానాలు చెప్పడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆడే ప్రకాష్, సర్పంచ్ రోజా సోనాజీ, ఉపాధ్యాయులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ కృషి

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆడే ప్రకాష్...



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 01:** విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ నిరంతరం పోరాడుతోందని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆడే ప్రకాష్ అన్నారు.బుధవారం కెరమెరి మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐసీ, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2023 జూలై నుంచి అమలు కావాల్సిన వేతన సవరణను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయులను వేసవి సెలవుల్లో విధులకు వినియోగించి వేతనాలు కోత విధించడం సరికాదన్నారు.కేజీబీవీ సిబ్బందికి హెల్త్ కార్డులు వర్తింపజేయడంతో పాటు ట్రైబల్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న సీఆర్పీల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించి, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రతి ఏడాది ఆగస్టు 31 నాటికి వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేపట్టాలని, సమగ్ర శిక్ష పరిధిలోని కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస టైమ్‌స్కేల్ ప్రకటించాలని, వారానికి ఒక రోజు సెలవు (వీక్ ఆఫ్) అమలు చేసేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఏడాది సమ్మర్ క్యాంపులు నిర్వహించిన 50 పాఠశాలలకు బకాయి నిధులను విడుదల చేయాలన్నారు.పాఠశాలల ప్రారంభ సమయాన్ని ఉదయం 9.30 గం.లకు నిర్ణయించాలని, గత ఏడాది చేపట్టిన వర్క్ అడ్జస్ట్‌మెంట్‌ను సవరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాదవ్ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చునార్కర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 01:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో గత 6 నెలలుగా అరైవ్ - అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు జిల్లాలో 253 రోడ్డు ప్రమాదాలు జరగగా 75 మంది మృతి చెందారని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జూన్ నెలలో జిల్లా వ్యాప్తంగా 66 ఓవర్ లోడ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులను నిబంధనల ప్రకారం రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించి డ్రగ్స్ రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 22 కేసులు రిజిస్టర్ చేయడం జరిగిందని, ఇందులో 62 మందిని అరెస్టు చేసి, 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా డ్రగ్ డి అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలలో విద్యార్థులచే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా ప్రతి నెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ వేగవంతం చేయాలి

## అర్హులందరికీ రుణ సదుపాయం కల్పించాలి: కలెక్టర్ కె. హరిత



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 01:** జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు అందించిన రుణాల వసూళ్లలో వేగం పెంచి, బకాయిలను క్రమబద్ధంగా రికవరీ చేయాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి సెర్ప్ ఏపీఎంలు, డీపీఎంలతో బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల రికవరీపై సమీక్ష సమావేశం ఏర్పడతారు.జిల్లాలో స్త్రీనిధి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు రూ.18 కోట్ల రుణాలు మంజూరైనట్లు తెలిపారు.వాటిని నిబంధనల ప్రకారం తిరిగి వసూలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. బకాయిలు ఉన్న సంఘాలను గుర్తించి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రుణాల చెల్లింపుపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో 443 గ్రామ సమాఖ్యలు, 10,392 స్వయం సహాయక సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించని సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఒకేసారి కాకుండా నెలవారీ వాయిదాల రూపంలో వసూళ్లు చేపట్టాలని ఆదేశించారు. అర్హత కలిగిన సంఘాలకు కొత్త రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో రైతు కుటుంబాలకు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు రుణాలు ఉపయోగపడతాయని పేర్కొన్న కలెక్టర్, నెలవారీ రికవరీ లక్ష్యాలను ఏపీఎంలకు కేటాయించినట్లు తెలిపారు.సమావేశంలో చింతలమానేపల్లి మండలం కర్జవల్లి గ్రామంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణం కోసం స్థలాన్ని విరాళంగా అందించిన బింకరి పోచక్క నారాయణను కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, మెప్మా పీడీ మోతిరాం డీపీఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.



### కలెక్టరేట్‌లో ఆర్.ఓ. ప్లాంట్ ప్రారంభం

కలెక్టర్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కలెక్టర్ కార్యాలయంలో ఆర్.ఓ. ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్‌లతో కలిసి పూజలు నిర్వహించి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ఇతర ప్రభుత్వ పనుల కోసం ప్రతిరోజూ వందలాది మంది కలెక్టరేట్‌కు వస్తుంటారని, వారికి నాణ్యమైన తాగునీరు అందించేందుకు ఈ ఆర్.ఓ. ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనకాపూర్ శాఖ రూ.2 లక్షల వ్యయంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, ఎస్‌బీఐ జనకాపూర్ శాఖ మేనేజర్ జీవన్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రోడ్లు, వంతెనలు నిర్మించి, పోడు పట్టాలు ఇవ్వాలి

## అధికారులకు ఆదివాసి టైగర్ సేన వినతి

**జననినాదం, తిర్యాణి 01:** మండలంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం ఆదివాసి టైగర్ సేన ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు కోట్నాక గణపత్‌రావు నాయకత్వంలో కొమురం భీమ్ చౌరస్తా నుంచి తహసీల్దార్, ఎంపీడీవో, ఎఫ్ఆర్ఓ కార్యాలయాల వరకు కాలినడకన వెళ్లి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.తిర్యాణి నుండి ఐ బి కి వెళ్ళే రహదారి మరమ్మతులు, రొంపల్లి శివగూడ వంతెన పునరుద్ధరణ, పేర్కగూడ వాగుపై వంతెన నిర్మాణం, సింగరేణి డీఎంఎఫ్‌టీ నిధులను తిర్యాణి మండల అభివృద్ధికి వినియోగించడం, పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడం, చెల్మెల నుండి మాణిక్యపూర్, భీంపూర్ నుండి మంగి, మంగి నుండి గోపెర నుండి మోడీగూడ,





మర్కగూడెం నుండి అర్జున్‌లోద్ది, గడలపల్లి నుండి డోంగుర్గావ్ గ్రామాలకు రహదారుల నిర్మాణం, చెల్మెల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల మరమ్మతులు చేపట్టాలని కోరారు. వినతిపత్రాలను స్వీకరించిన అధికారులు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శివగూడ వంతెన, పేర్కగూడ వాగు వద్ద అత్యవసర మరమ్మతులు త్వరలో చేపడతామని ఎంపీఓ ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి టైగర్ సేన ప్రధాన కార్యదర్శి పెందోర్ దర్ము, జిల్లా ఉపాధ్యక్షుడు పెందోర్ దౌలత్‌రావు, జిల్లా సహకార అధ్యక్షుడు రాయిసిడం గొర్యా కుమార్, ప్రధాన కార్యదర్శి కోవా శంకర్, కార్యదర్శి కుర్సెంగా శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ సేవ ఆపరేటర్లకు వివరాల నమోదుపై శిక్షణ

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 01:** మీ సేవ ఆపరేటర్లకు సదరం/యు డి ఐ డి, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మీ సేవ ఆపరేటర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని 133 మీ సేవ ఆపరేటర్లకు యు డి ఐ డి/సదరం పోర్టల్ లో 20 రకాల దివ్యాంగత్వాలకు సంబంధించిన నమోదు ప్రక్రియతో పాటు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల నమోదు విధానంపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వివరాల నమోదు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన



నియమ నిబంధనలు వివరించడం జరిగిందని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం విధివిధానాలు, ఆన్ లైన్ లో వివరాల నమోదుపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యు డి ఐ డి పర్యవేక్షకులు శ్రీధర్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, డిపిఎం అన్నాజీ, ఎపిఎం రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యానిధి పథకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 01:** 2026 సంవత్సరానికి గాను అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి స్ప్రింగ్ ఇంటెక్ కొరకు అర్హులైన షెడ్యూల్డ్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనం అందించుటకు నిర్ణయించడం జరిగిందని, యు ఎస్ ఏ, యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియ, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో చదవాలనుకుంటున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు స్ప్రింగ్ ఇంటెక్ కొరకు ఈ నెల 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు ఆన్ లైన్ లో ఝఝఈ.వశ్రీఖఅస్త్రుఆఖ.వజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు జిల్లా వాసులై షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, టి ఓ ఈ ఎఫ్ ఎల్ / ఐ ఈ ఎల్ టి ఎస్ / జి ఆర్ ఈ/ జి ఎం ఎ టి ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలని, పాస్పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వవిద్యాలయం నందు అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కూచిపూడిలో ప్రతిభ.. అక్కాచెల్లెళ్లకు నంది అవార్డు



**జననినాదం, తాండూర్ 01:** మండలానికి చెందిన అక్కాచెల్లెళ్లు కాంద్ర సాయి తేజశ్రీ, కాంద్ర మను శ్రీ కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచి నంది అవార్డును సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అన్నమయ్య 617వ జయంతి సందర్భంగా నిర్వహించిన నంది అవార్డ్స్ కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా నంది అవార్డును అందుకున్నారు. స్థానిక విద్యాభారతి పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సాయి తేజశ్రీ, మూడో తరగతి చదువుతున్న మను శ్రీ చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ శరత్‌కుమార్ పేర్కొన్నారు. నంది అవార్డు సాధించడం ద్వారా పాఠశాలకు, తాండూర్ మండలానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అక్రమ పశువుల తరలింపు... బొలెరో వాహనం సీజ్



**జననినాదం, తిర్యాణి 01:** మండల కేంద్రం నుంచి అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. వాహనంలో ఉన్న మూడు ఆవులు, రెండు దూడలను స్వాధీనం చేసుకుని గ్రామపంచాయతీ బంజరు దొడ్డికి సురక్షితంగా తరలించి అక్రమ రవాణాకు వినియోగించిన బొలెరో వాహనాన్ని సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద ఘటనలు, అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలన్నారు.

# ఓటరు వివరాలు సరిచేసుకోవాలి

## సర్పంచ్ అనసూయ జూగాదిరావు

**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ జూలై 01:** ఓటరు జాబితాలోని వివరాలను సరిచేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ప్రత్యేక అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చోర్‌పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మర్సుకోలా అనసూయ జూగాదిరావు కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని గౌతంగూడ గ్రామంలో బుధవారం ఓటరు గుర్తింపు కార్డులకు సంబంధించిన ఫోటోతో కూడిన ప్రత్యేక ఫారాల నమోదు ప్రక్రియను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓటరు గుర్తింపు కార్డులు ఉంటే వాటిని తొలగించడంతో పాటు, పేర్లు, చిరునామా, వయస్సు, ఫోటో తదితర వివరాల్లోని పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫారం నింపి



తమ వివరాలను సరిచేసుకోవాలని, ఒకే వ్యక్తికి ఒకే ఓటరు గుర్తింపు కార్డు ఉండేలా ప్రజలంతా సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆత్రం నీలకంఠరావు, బీఎల్ఓ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు సుశీల, సందురాబాయి, గ్రామ పటేల్ మర్సుకోలా జంగు తదితరులు పాల్గొన్నారు.

# 3న జిల్లా అథ్లెటిక్స్ సెలెక్షన్స్

## రాష్ట్రస్థాయి పోటీలకు జట్ల ఎంపిక



**జననినాదం,ఆసిఫాబాద్ 01:**రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు జిల్లా జట్ల ఎంపిక కోసం జులై 3న జిల్లాస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొట్నాక విజయ్, ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్ తెలిపారు. స్థానిక గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో ఉదయం 9 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. జులై 12న హైదరాబాద్‌లోని గాడియం స్కూల్ క్రీడా మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 8 నుంచి అండర్ 20 వరకు వివిధ వయో విభాగాల్లో 60 మీటర్ల నుంచి 1000 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్, ట్రయాథ్లాన్, కిడ్స్ జావెలిన్ తదితర విభాగాల్లో ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపిక జరుగుతుందని, ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా తహసీల్దార్ ధృవీకరించిన పుట్టిన తేదీ ధ్రువపత్రం (ఒరిజినల్ లేదా జిరాక్స్) వెంట తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు ఎన్ఐఎస్ అథ్లెటిక్స్ కోచ్ ఎం. విద్యాసాగర్‌ను 8008090626లో సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 01:** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల బాలుర వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం తో పాటు నాణ్యమైన విద్య బోధన అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన వసతి గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించి ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, మూత్రశాలల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి కారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.లక్షెట్టిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని సూచించారు.అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, బూత్ స్థాయి అధికారులు, వాలంటీర్లకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి



అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో ముసాయిదా జాబితా రూపకల్పన ముఖ్యమని తెలిపారు. ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ఫారం 6 తో పాటు డిక్లరేషన్ తీసుకుని ఓటు నమోదు చేయవచ్చని, ఓటు తొలగింపు, 2 అంతకంటే ఎక్కువ ఎపిక్ కార్డులు కలిగిన వారు ఒకే కార్డు ఉండేలా చూడాలని తెలిపారు. ఆన్లైన్ లో సైతం ఎన్యుమరేషన్ ఫారం నింపవచ్చని తెలిపారు. ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత, చదువుకున్న వారు సహాయం అందించాలని, ఒకరు ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే కలిగి ఉండేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరణించిన, గ్రామం వదిలి వెళ్ళిన, 2 మించి ఓటరు కార్డులు కలిగిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, జి.పి.ఓ. లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.